క్లుప్తంగా

జాయింట్ సీపీకి శుభాకాంక్షలు



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కిశోర్

షాద్‌నగర్‌రూరల్: హైదరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌ను శనివారం షాద్ నగర్‌కు చెందిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో శ్రీని వాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీకి పూర్వవైభవం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



నియామకపత్రం అందజేస్తున్న జ్ఞానేశ్వర్

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం వస్తోందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం నగరం లోని పార్టీ కార్యాలయంలో చేవెళ్ల నియోజ కవర్గ కో ఆర్డినేటర్‌గా మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన కొమ్మిడి వెంకట్‌రె డ్డికి నియామకపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జ్ఞానేశ్వర్ ఆయనకు సూచించారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌యాదవ్, జగదీష్‌రెడ్డి, యాదయ్యగౌడ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాడిఆవు మృతి

కేశంపేట: మండల పరిధిలోని చౌలపల్లి గ్రామ పరిధిలోని మీనమోనిపల్లిలో అనారోగ్యంతో పాడి ఆవు మృతి చెందింది. గ్రామస్తులు తెలి పిన ప్రకారం అనపూసల బాలరాజు పాడి పరి శ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన పాడి ఆవు శని వారం మృతి చెందింది. ఆవు విలువ సుమారు లక్ష ఉంటుందని ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

గ్రామాభివృద్ధికి కృషి

షాబాద్: గ్రామభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దామర్లపల్లి సర్పంచ్ బోకుల లింగం అన్నారు. శనివారం ఆయన గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రాధాన్యతాక్ర మంలో గ్రామాభివృద్ధి పనులు చేపడుతు న్నామని చెప్పారు. గ్రామస్తులంతా ప్రతీ ఇం టికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని సం పూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ట్రాఫిక్ సీఐ శ్రీశైలం యాదవ్

షాద్‌నగర్: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ట్రాఫిక్ సీఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పట్టణంలోని కాలనీల్లో తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించామ న్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసు కునేందుకు తనిఖీలు ముమ్మరం చేశా మన్నారు. రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.

ముర్తుజాగూడకు రెవెన్యూ ఏర్పాటు చేయండి

ఎంపీ, ఎమ్మెల్యేలకు గ్రామస్తుల వినతి

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని ముర్తుజాగూడ గ్రామంలో రైతు భూములకు సంబంధించి గ్రామ రెవెన్యూలో సేతువార్ లేనందున గ్రామస్తులు ఇబ్బందులు పడు తున్నారని సర్పంచ్ మాణమ్మ, ఉపసర్పంచ్ వసంత అన్నారు. ఈ మేరకు వారు శనివారం ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాద య్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సేత్‌వార్ చేసి రెవెన్యూ పరంగా రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు రెవెన్యూ అధికారులతో మాట్లాడది సమస్య పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ముర్తు జాగూడ గ్రామస్తులతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్, పెద్దమంగళారం సర్పంచ్ నరోత్తమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రావుఫ్, ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నేతల నివాళి



చేవెళ్ల: వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



షాబాద్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్

వైఎస్సార్ జయంతి ఉత్సవాలను చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాల వారి కోసం సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత వైఎస్సార్‌దే అన్నారు. స్వయాన డాక్టర్ అయినందున ఆయన పేదలకు 108, 104లతో ఉచిత వైద్య సేవలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



షాద్‌నగర్‌రూరల్: ఇడుపులపాయలో వైఎస్సార్ సమాధి వద్ద షాద్‌నగర్ నేతలు

స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరికలు

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సం క్షేమ పథకాలకు ఆకర్శితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్ పేటలోని ఎమ్మెల్యే స్వగృహంలో కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు పని చేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముర ళీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, జగన్మోహన్‌రెడ్డి, శేఖర్‌పంతులు, లింగం, ఆంజనే యులు, మల్లేశ్, అమరేందర్, నరేందర్, బన్సీలాల్, నరేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రథయాత్రకు అన్ని సంఘాల మద్దతు

కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తాహేర్ అలీ

శంకర్‌పల్లి: పాత పెన్షన్ సాధన సంకల్ప రథయా త్రకు అన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతుంటుం దని కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.తాహేర్ అలీ, టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునం దర్‌రెడ్డి అన్నారు. శనివారం శంకర్‌పల్లి జెడ్పీహెచ్ఎ స్(బాలుర) పాఠశాల ఆవరణలో రథయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 16న జోగులాంబ గద్వాల్ జిల్లాలో ప్రారంభమయ్యే రథయాత్ర 31న యాదా ద్రిలో ముగుస్తుందని వివరించారు. సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై రథయాత్రను విజవయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్‌రావు, టీయూ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, శ్రీనివాస్‌చారి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

'జిల్లా సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం'



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

షాద్‌నగర్: షాద్‌నగర్ జిల్లా కేంద్రం ఏర్పాటు కోసం పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమిం చాలని జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సం తోష్ పిలుపునిచ్చారు. జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని రామే శ్వరంలో లక్ష సంతకాల సేకరణకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సం దర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నం దున జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాం డ్ చేశారు. ప్రస్తుతం కొంగరకొలాన్‌లో ఏర్పాటు చేసిన కలెక్టరేట్ కార్యాలయం సామాన్యులకు అం దుబాటులో లేక ఎన్నో ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. జిల్లా సాధన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను కలిసి మద్దతు కోరుతామ న్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ వెంకటయ్య, రామచంద్రయ్య, రత్నం, నర్సింహారావు, కాసోజు శివకుమార్, రాజశేఖర్‌రెడ్డి, జగన్, నవీన్, నిరం జన్ తదితరులు పాల్గొన్నారు. .

కాంగ్రెస్‌తోనే రైతు రాజ్యం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్



మాట్లాడుతున్న చంద్రశేఖర్

షాబాద్: కాంగ్రెస్‌తోనే రైతు రాజ్యం సాధ్యమని కాం గ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ గెలుపునకు కార్యక ర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15వేలు, భూమిలేని ఉపాధిహామీ కూలీలకు ప్రతీ ఏడాది రూ.15వేలు, ధరణి పోర్టల్ రద్దు చేసి కొత్త రెవెన్యూ వ్యవస్థ, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు రాజ్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చెన్నయ్య, అశోక్, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు అశ్విని, నాయకులు కుద్దూస్, గౌరీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

సీఐ ప్రతాప్‌లింగం



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ ప్రతాప్‌లింగం

షాద్‌నగర్‌రూరల్: రౌడీ షీటర్లు సత్ప్రవర్తన అలవ ర్చుకోవాలని షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్‌లింగం సూచించారు. శనివారం పట్టణంలోని పీఎస్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడు తూ.. పట్టణంలో 38 మందిపై రౌడీషీట్, 81 మంది పై సస్పెక్ట్ షీటు నమోదైనట్లు వివరించారు. వీరి కదలికల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లందరినీ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. అనుమా నితులు, రౌడీషీటర్లు తగదాల్లో తలదూర్చవద్దని సూచించారు. ఘర్షణలకు, గొడవలకు పాల్పడుతూ తగాదాల్లో తలదూరిస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. 61 మంది పై వివిధ కేసుల్లో నాన్‌బెయిలబుల్ వారెంట్లున్నాయని వారం తా లొంగిపోవాలని సూచించారు. లేదంటే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో డీఐ భరత్, ఎస్ ఐలు విజయ్‌కుమార్, దేవకి, పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని.. అం దుకు క్రమశిక్షణ, పట్టుదల అవసరమని టెక్ మహేంద్ర జనరల్ మేనేజర్ డాక్టర్ రవిచంద్ర, ఓస్టిల్లో సిస్టమ్స్ ప్రైవేట్ సంస్థ పరిశ్రమ నిపుణుడు, చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ సమీపంలో కెఎల్‌హెచ్ వర్సిటీ ఆవరణలో బీటెక్ విద్యార్థులకు ఓరియెంటే షన్ డే కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రవిచంద్ర, శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. విద్యార్థుల్లోని భయాన్ని తొలగించేందుకే ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్.డీమ్డ్ యూనివ ర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కె.ఎల్.హెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకష్ణ, పీఈడీ కోఆర్డినేటర్ రేఖ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్త తప్పనిసరి

బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి

నందిగామ: మారుతున్న వాతావరణం పరి స్థితుల కారణంగా ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శని వారం మండల పరిధిలోని సల్వేంద్రిగూడ, మేకగూడ, మేకగూడతాండ, పిట్టలగూడతో పాటు పలు గ్రామాల్లో పాలమూరు చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నమో ఆరోగ్యమస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లో సుమారు 770 మందిని పరీక్షించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మం దులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో విడ తల వారీగా వైద్య శిబిరాలను నిర్వహిస్తు న్నామని చెప్పారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌సింగ్, శ్యాంసుందర్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, ప్రదీప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యకార్డులను అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

పల్లె పల్లెకూ ఆరోగ్య రథం

- నేడు ఆలూరులో ప్రారంభం
- ఎంపీ రంజిత్ రెడ్డి సహకారంతో సంచార వైద్య సేవలు

చేవెళ్ల: సేవ చేయాలనే తపన ఉంటే మార్గాలెన్నో ఉన్నాయి చాటుతున్నారు చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి. తన పార్లమెంట్ పరిధిలోని పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు పల్లె పల్లెకు 'చేవెళ్ల ఆరోగ్య రథం' పేరిట అందరికీ ఆరోగ్యం.. ఇంటింటా ఆనం దం.. ఇదే మీ రంజితన్న ఆశయం అనే కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. ఈ సేవలను ఆదివారం మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఉదయం 10గంటలకు స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ప్రారంభించనున్నారు.

అన్ని గ్రామాల్లో సంచార రథం

చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గా లైన చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూరు, మహే శ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లిలో ఇంటిం టికీ ఉచిత వైద్య సేవలు అందించాలనే సదాశ యంతో సంచార ×చేవెళ్ల ఆరోగ్య రథం₹ ప్రారంభి స్తున్నారు. తొలుత గ్రామీణ నియోజకవర్గ ప్రాంతా లైన చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూరులలో వైద్య సేవలు అందించాలని నిర్ణయించారు. మేజర్ గ్రామ పంచాయతీలకు బస్సు వెళ్లి వైద్య బృందం సేవలు అందిస్తుంది. ఈ ఆరోగ్య రథం వెళ్లే గ్రామాల సర్పంచ్‌లకు, గ్రామస్తులకు సమాచారం అందించి వైద్య సేవలు అందిస్తారు. ఉదయం 8 గంటలకు సేవలు ప్రారంభమవు తాయి. అందరికీ సేవలు అందించే వరకు సంచార రథం అక్కడే ఉంటుంది. ఈ ఆరోగ్య రథంకు మీకే మైనా సందేహాలుంటే కోఆర్డినేటర్ పి.ప్రభాస్ 91000 044108ను సంప్రదించవచ్చునని సూచించారు.



చేవెళ్ల ఆరోగ్యరథం బస్సు

అందించే సేవలు

- కన్సల్టేషన్
- హెల్త్‌కార్డు
- కంటి పరీక్షలు
- గైనిక్
- కిడ్నీ
- జనరల్ వైద్య సేవలు
- రక్త పరీక్షలు
- తీవ్ర సమస్యలున్నవారికి పట్నం మహేందర్‌రెడ్డి ఆస్పత్రిలో ఉచితవైద్యం

సద్వినియోగం చేసుకోవాలి



అందరికీ ఆరోగ్యం అందిం చి ఇంటింటా ఆనందం నిం పాలనే లక్ష్యంతో చేవెళ్ల ఆరోగ్యరథం బస్సు ఉచిత వైద్య సేవలను ప్రారంభిం చాలని నిర్ణయించుకున్నా. ఈ ఆరోగ్య రథం మీ పల్లెకే వస్తోంది.. అందరికి ఉచి తంగా వైద్య సేవలు అందిస్తోంది. మీ ఆరోగ్యం కోసం ఒక చిన్న ప్రయత్నం చేస్తున్నా. వ్యవసాయ పనుల్లో ఉన్న మీ ఇంటికే వచ్చి ఆరోగ్య రక్షణ కల్పిం చాలనే ఈ ప్రయత్నం. పార్లమెంట్‌పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఎంపీ, చేవెళ్ల

70 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు

బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



చెక్కులు పంపిణీ చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల: బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉం టుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో శనివారం బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పేదలంద రికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గ పరిధిలో 70 మందికి రూ.33.62లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు గోవిందమ్మ, నక్షత్రం, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు ప్రవీణ్, నర్సింగ్‌రావు, మహేందర్‌రెడ్డి, తోట చంద్ర శేఖర్, నరేందర్, బి.నర్సింలు, వెంకటేశ్, మహేశ్, వాసుదేవ్‌కన్న, రమేశ్, గని పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో ప్రతిభ వెలికితీత

చేవెళ్ల: పోటీ పరీక్షలతో విద్యార్థుల ప్రతిభ వెలికితీయవచ్చు నని కాంగ్రెస్ నియోజకవర్గ నేత వసంతం అన్నారు. శనివారం శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాలలో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్‌పోటీలపై విద్యార్థులకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్లు చేయించారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, చేవెళ్ల అధ్యక్షుడు బి.వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి సుశాంత్, అభి, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు తీర్చే వరకు పోరాటం



షాద్‌నగర్: మాట్లాడుతున్న ఎస్.రాజు



షాబాద్: మాట్లాడుతున్న దేవేందర్

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు

షాద్‌నగర్: పంచాయతీ కార్మికుల డిమాండ్లను తీర్చే వరకు పోరాటం ఆపమని సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు ఎస్.రాజు అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయ తీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాజు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికు లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 11వ పీఆర్సీ అమలు చేయాలని ఏళ్ల నుంచి పోరాడుతున్న పట్టించుకో వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులందరికీ ప్రతీ నెల రూ.26వేల వేతనం, పీ ఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, బీమా సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. 60ఏళ్లు నిండిన వారికి రూ.5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించి, కుటుం బంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స హాయ కార్యదర్శి శ్రీను నాయక్, పంచాయతీ కార్మి కులు భాగ్యమ్మ, కమలమ్మ, కృష్ణయ్య, రవి, కిష్ట య్య, మోహన్, లక్ష్మమ్మ, మైసమ్మ, రాజు, మాణి క్యం, శ్యామల, సురేశ్, పద్మమ్మ పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన సమ్మె

కేశంపేట: పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శని వారంతో మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భం గా వారు డిమాండ్లు పరిష్కరించాలని నినదిం చారు. ఈ సమ్మెలలో పంచాయతీ కార్మికులు రాం చంద్రయ్య, రవి, పారేష, యాదయ్య, జంగయ్య, అంజయ్య, చంద్రయ్య, భిక్షమయ్య, రోశయ్య, మల్లేష, రాములు, పద్మమ్మ, నర్సమ్మ, పెంటమ్మ, స్వరూప, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడడం సరికాదు

షాబాద్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మె చేస్తున్న కార్మికులను ప్రభుత్వం బెదిరించడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పం చాయతీ యూనియన్ కార్యదర్శి నరిసింహ, పం చాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటాం

పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

నందిగామ: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గ పరిధిలో రెండున్నర ఎకరాల్లో జర్నలి స్టులకు ఇళ్లు నిర్మిస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఆయన మం డల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికలు వస్తేనే జర్నలి స్టుల సమస్యలు గుర్తుకురావడం హాస్యాస్పదమ న్నారు. పదేళ్లు గడుస్తున్నా వారికి ఇళ్ల నిర్మాణానికి నిధులు, గాయపడిన, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోకపోవడంతో వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గాయపడిన, మృతి చెందిన జర్నలిస్టుల కుటుం బాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, కుమార్‌స్వామి గౌడ్, ముబారక్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ పల్లకీ సేవ



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హను మాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పల్లకీ సేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, భజ నలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లతాశ్రీ, నాయకులు శ్రీశైలంగౌడ్, పాండురంగం, స్వరాజ్ బాబు, నర్సింలు, వసంతరావు, రమేశ్, లక్ష్మయ్య, రఘునందన్‌రెడ్డి, దివాకర్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, రమేశ్, రాఘవేందర్, నారాయణ, యామ శ్రీనివాస్, కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణాచా రి, శంకర్‌గౌడ్, పద్మ వెంకటేశ్, గోరియా నాయక్, రవీందర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.